ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

బర్ధిపూర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

బర్ధిపూర్‌లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి, నవంబర్ 28 : తాను పదేండ్లలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆదరిస్తే రెట్టింపు అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. మండలంలోని బర్ధిపూర్, గొల్లపల్లి, నడిపల్లి తండా గ్రామాల్లో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, పార్టీ రూరల్ ఇన్‌చార్జి వి.గంగాధర్‌గౌడ్‌తో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కేసీఆర్‌ను మరోసారి సీఎం చేయడానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరారు. తనకు రెండుసార్లు కరోనా వచ్చినా ధైర్యంతో ఉంటూ నియోజకవర్గ ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, వారి కష్టసుఖాల్లో పాలు పంచుకున్నానని గుర్తు చేశారు. ఇతర పార్టీల నాయకులు మాత్రం పత్తా లేకుండా పోయారని, ఎన్నికలు రాగానే ప్రజలపై ఎనలేని ప్రేమ చూపుతున్నారని విమర్శించారు. తాను అక్రమాస్తులు కూడ బెట్టినట్లు చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని, ఆరోపణలు చేస్తున్న ఆ నాయకుడికే రెండింతల ఆస్తి ఉందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని సూచించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మార్చి నెల నుంచి రేషన్‌కార్డుదారులందరికీ సన్నబియ్యం అందజేస్తామన్నారు. బీడీ కార్మికుల కటాఫ్ డేట్‌ను ఎత్తివేసి, అందరికీ పెన్షన్లు ఇస్తామన్నారు. రైతుబంధు సాయాన్ని పెంచి, అందజేస్తామన్నారు. వంట గ్యాస్ సిలిండర్‌ను రూ.400కు అందజేస్తామని చెప్పారు. అర్హులైన మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా రూ.3 వేలు పెన్షన్ అందజేస్తామని తెలిపారు. తెల్లరేషన్ కార్డు కలిగిన ప్రతి ఇంటికీ రైతు బీమా తరహాలో రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించడం తోపాటు మ్యానిఫెస్టోలో ఉన్న హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ఆయాగ్రామాల్లో మహిళలు, వివిధ సంఘాల సభ్యులు మంగళహారతులు, బోనాలు, వలగొడుగులతో బాజిరెడ్డికి ఘనస్వాగతం పలికారు. మధ్యాహ్నం డిచ్‌పల్లి స్టేషన్, నడిపల్లిలో నిర్వహించిన ప్రచారంలో ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్‌తో కలిసి మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించాలని, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పలువురు బీఆర్ఎస్‌లో చేరగా... బాజిరెడ్డి గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

కార్యక్రమంలో సర్పంచులు నీరడి సుజన, గుడాల లింగం, ప్రమీలా రాజేశ్, ఎంపీటీసీలు ఉగ్గెర కృష్ణవేణి, దండుగుల సాయిలు, జడ్పీటీసీ దాసరి ఇందిరా లక్ష్మీనర్సయ్య, కో-ఆప్షన్ సభ్యుడు నయీం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, నాయకులు నీరడి పద్మారావు, నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డి, కృష్ణ, అమీర్, విఠల్, కలగర శ్రీనివాస్, పత్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నిజామాబాద్ రూరల్ /మోపాల్(ఖలీల్‌వాడి)/ జక్రాన్‌పల్లి, నవంబర్ 28 : డిచ్‌పల్లి మండలంలోని ఘన్‌పూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు బొల్లారం శ్రీనివాస్‌తో పాటు 30మంది కార్యకర్తలు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శక్కరి కొండ కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. నిజామాబాద్‌లో బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే గ్రామానికి చెందిన గొల్ల, కుర్మ కులస్తులు 50 కుటుంబాలు బాజిరెడ్డికి మద్దతు తెలుపుతున్నామని స్పష్టం చేశాయి. నిజామాబాద్ నగరశివారులోని ఖానాపూర్ గ్రామానికి చెందిన 40 మంది బీజేపీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదళ్ రూరల్ సెగ్మెంట్ కన్వీనర్ కోర్వ దేవేందర్, నాయకులు కోర్వ గంగాధర్, సాలుగారి మోహన్, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ మండలం న్యాల్‌కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమణారావు, సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. జడ్పీటీసీ సభ్యురాలు కమలా నరేశ్ వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

జక్రాన్‌పల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం, ఎస్సీ సంఘం సభ్యులు సుమారు వంద ఎంపీపీ కుంచాల విమలారాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, సీనియర్ నాయకుడు ప్రసాద్, ఉపసర్పంచ్ రిత్విక్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలంలోని చందమాయ భాగ్ తండాకు చెందిన బీజేపీ, కాంగ్రెస్‌కు చెందిన 18 మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మైదం రాజన్న, సోషల్ మీడియా అధ్యక్షుడు రాజునాయక్ పాల్గొన్నారు.

గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బాజిరెడ్డి జగన్

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతు తెలిపిన కుల సంఘాలు

డిచ్‌పల్లి, నవంబర్ 28 : ఎన్నికల్లో బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు తమ పూర్తి మద్దతును తెలుపుతూ ఘన్‌పూర్ మోచీ సంఘ సభ్యులు మంగళవారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. సుమారు 50 కుటుంబాలు సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఘన్‌పూర్‌లోని కుర్మ సంఘం సభ్యులు సైతం బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, ఎంపీటీసీ రామకృష్ణ, సతీశ్‌రెడ్డి, కుర్మ సంఘం సభ్యులు భూపతి, దేవయ్య, గంగిసాయిలు, బిల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

■ బాజిరెడ్డి సతీమణి వినోద ప్రచారం

గొల్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి బాజిరెడ్డి వినోద

డిచ్‌పల్లి, నవంబర్ 28 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను మళ్లీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి బాజిరెడ్డి వినోద మంగళవారం ప్రచారం చేశారు. మండలంలోని బర్ధిపూర్, గొల్లపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పదేండ్లలో రూరల్ నియోజకవర్గాన్ని బాజిరెడ్డి గోవర్ధన్ ఎంతో అభివృద్ధి చేశారని, కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. నమూనా ఈవీఎం చూపిస్తూ ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఆమె వెంట సర్పంచ్ గుడాల లింగం, ఎంపీటీసీ ఉగ్గెర కృష్ణవేణి, బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు గీత, ప్రధానకార్యదర్శి అల్వాల బుచ్చమ్మ, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

బాజిరెడ్డికి మద్దతుగా ఇంటింటా ప్రచారం

ఇందల్వాయి మండలం గన్నారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్పల్లి/ ఇందల్వాయి/ జక్రాన్‌పల్లి, నవంబర్ 28 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన మంగళవారం ధర్పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారుగుర్తుకే ఓటు వేసి రూరల్‌ను అభివృద్ధి చేస్తున్న బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు, మండల కన్వీనర్ పీసు రాజ్‌పాల్‌రెడ్డి, ధర్పల్లి సర్పంచ్ ఆర్మూర్ పెద్దబాల్‌రాజ్, సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని గన్నారం, ఇందల్వాయి, ఎల్లారెడ్డిపల్లి, లోలం, మల్లాపూర్, సిర్నాపల్లి, గౌరారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చిలువేరి దాసు ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. సొసైటీ వైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, మండల ప్రధానకార్యదర్శి పులి శ్రీనివాస్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, నరేశ్, విజయ్‌కుమార్, బాబూరావు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేశారు. ఈవీఎం పనితీరు, ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తనూజా శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ కుంచాల విమలారాజు, సర్పంచ్ మైదం మహేశ్వర్, ఎంపీటీసీ మున్నూరు గంగాధర్, యాటకర్ల దేవేశ్ తదితరులు పాల్గొన్నారు.



సీతాయిపేట్‌లో ఈవీఎం పనితీరుపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

పడకల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న బాజిరెడ్డి అజయ్

జక్రాన్‌పల్లి, నవంబర్ 28 : మండలంలోని పడకల్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని బాజిరెడ్డి అజయ్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీపీ కుంచాల విమలారాజు, ఉపసర్పంచ్ రిత్విక్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, నాయకులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకర్ ఢీకొని ఒకరి మృతి

ఇందల్వాయి, నవంబర్ 28 : ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామానికి చెందిన రాజమల్లు (47) ఆగి ఉన్న వాటర్‌ట్యాంకును వెనుక వైపు నుంచి బైక్‌తో ఢీ కొట్టడంతో మృతిచెందాడు. ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమల్లు మంగళవారం ఉదయం ఉత్నూర్ గ్రామానికి పని నిమిత్తం బైక్‌పై వెళ్తుండగా.. ఎన్‌హెచ్ -44 రోడ్డుపై చంద్రాయన్‌పల్లి గ్రామశివారులో టోల్ ప్లాజా వాటర్‌ట్యాంకు మొక్కలకు నీరుపడుతుండగా.. ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. రాజమల్లుకు తీవ్ర గాయాలుకాగా.. పోలీసులు టోల్‌ప్లాజా అంబులెన్స్‌లో నిజామాబాద్‌లోని దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. రాజమల్లు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.